విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్‌లు, సర్కిల్స్‌లోని వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు "లైంగిక వేధింపుల నుండి స్త్రీలు పిల్లల రక్షణ- సామాజిక పాత్రపై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయుట, పోలీస్ శాఖ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన, స్ఫూర్తి కల్పించుట ఉద్దేశ్యంతో వ్యాసరచన పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

అందరికీ ఆరోగ్యం జగనన్న ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-టంగుటూరు : అందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని కొండేపీ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని కందులూరు గ్రామంలో గల నిర్మల హైస్కూల్ ఆవరణంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తహశీల్దారు సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో జగన్మోహన్‌రెడ్డి చిరస్థానాన్ని సంపాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటా పంచలకోటేశ్వరమ్మ, సర్పంచి ఈశ్వరమ్మ, ఐసిడిఎస్ సిడిపిఓ మల్లేశ్వరి, సూపర్వైజర్ భారతి, సత్యవతి, మండల స్థాయి అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-సింగరాయకొండ : రాష్ట్రస్థాయి జూడో పోటీలకు 24 మంది విద్యార్థులు పాకల పాఠశాల నుంచి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్ ప్రసాద్ తెలిపారు. యు- 14 విభాగంలో నలుగురు బాలురు నలుగురు బాలికలు, యు-17 విభాగంలో ఇద్దరు బాలురు ఐదుగురు బాలికలు, అండర్-19 విభాగంలో ముగ్గురు బాలురు ఆరుగురు బాలికలు మొత్తంగా 9 మంది బాలురు 15 మంది బాలికలు రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనారు. యు-14, యు-17జూడో ఎంపిక పోటీలు పాకల గ్రామంలో యు-19 ఎంపికలు ఒంగోలులో జరిగాయి. ఎంపికైన విద్యార్థులు 28 నుంచి ఈనెల 30వరకు శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.హజరత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు ఆదినారాయణ, వనజ ధన్యవాదాలు తెలిపారు. పాకల పాఠశాలనుండి 24 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియపరిచారు.

గ్రామ సభ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రాజుపాలెం, కొమరోలు1, కొమరోలు 3 దద్దవాడ రైతు భరోసా కేంద్రాలలో ఖరీఫ్ 2023-24 ఇ- పంట సామాజిక తనిఖీ మరియు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ మాట్లాడుతూ కొమరోలు మండలలో ఖరీఫ్ 2023-24 సీజన్లో 8219 ఎకరాలలో 4383 మంది రైతులకు ఈ- పంట నమోదు చేసి ఈకేవైసీ పూర్తి చేయడం జరిగింది. అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈనెల 26 నుండి 29 వరకు ఇ- పంట ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించడం జరుగుతుంది మరియు గ్రామ సభలు కూడా నిర్వహించడం జరుగుతుంది. ఖరీఫ్ 2023-24 సీజన్ సవరణ కొరకు ఇది చివరి అవకాశం. తుది జాబితా ప్రదర్శన తర్వాత ఎటువంటి మార్పులు చేర్పులు ఉండవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, కొమరోలు, గ్రామ రైతు భరోసా సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

దశదిన కార్యక్రమనికి హాజరైన నాగరాజ్

విశాలాంధ్ర-దర్శి : దర్శి సందువారిపాలెం టీడీపీ నాయకులు సందు రామయ్య తల్లి దశదిన కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు హాజరైరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సందువారిపాలెం ప్రాంత పెద్దలు, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షుడు యాదగిరి వాసు, దర్శి జనసేన నాయకులు షేక్ ఇర్షాద్ మరియు సందువారిపాలెం యూత్ నాయకులు పాల్గొన్నారు.

పంట నమోదు జాబితా విడుదల

విశాలాంధ్ర-ముండ్లమూరు : 2023 ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంటల వివరాల నమోదు ముసాయిదా జాబితాను విడుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ తెలిపారు. మండల కేంద్రంలో గల రైతు భరోసా కేంద్రంలో గురువారం ఈ క్రాఫ్ జాబితాను రైతుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్‌లో మండలంలోని అన్ని గ్రామాలలో 11 వేల 593 ఎకరాలలో పంట సాగు మరియు ఈ క్రాప్ పూర్తి చేయడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లోని రైతులు మీ గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాల వద్ద పంటల వివరాల జాబితాను అంటించడం జరిగిందని అన్నారు. రైతులు తమ పంటలు వివరాలను జాబితాలో చూసుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే సవరణ కొరకు రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు, గ్రామ సెరికల్చర్ సహాయకులను, సంప్రదించి అభ్యంతరాలు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శోభారాణి, బాల వెంకటయ్య, ఆంజనేయులు, శంకర్, వెంకటేశ్వర్లు, రైతులు గుంటుపల్లి రంగనాయకులు. కిలారి పేరయ్య చౌదరి, దొడ్డాల శేషగిరిరావు, వీరపనేని నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డి పరామర్శ, మనోధైర్యంతో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఇటీవల స్వల్ప అస్వస్థకు గురై తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. అత్యంత ఆప్తులు, సహచర మిత్రులు, శ్రేయోభిలాషి, అయినటువంటి పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దారపనేనిని గురువారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో పరామర్శించి, పలకరించిన వెంటనే ఆయన మనోధైర్యంతో, నిబ్బరంగా కనిపించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి త్వరగా కోలుకుంటారని ఆయన చేసే ఆధ్యాత్మిక కార్యక్రమాల పుణ్య ఫలాలు ఆయన వెంట ఉంటాయని బైరెడ్డి ఆకాంక్షించారు. శ్రీరామ్ శ్రీనివాసరావు, అంబాల శ్రీనివాసులు రెడ్డి దారపనేని ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

వివాహా వేడుకల్లో డాక్టర్ ఉగ్ర, చింతలచెరువు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ఇనిమెర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దగ్గిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, విజయమ్మ దంపతుల కుమార్తె గురు లక్ష్మీరెడ్డి అదే గ్రామానికి చెందిన గాజులపల్లి లక్ష్మీ నర్సారెడ్డి కుమారుడు రాకేష్ కుమార్ రెడ్డిల వివాహా మహోత్సవం గురువారం ఉదయం స్థానిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో జరిగింది. వివాహా వేడుకల్లో కనిగిరి మాజీ శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి, వివేకా విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

వివాహ కార్యక్రమానికి టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని గోపాలునిపల్లి గ్రామంలో వేరంరెడ్డి సుధాకరరెడ్డి శ్రీమతి పద్మావతి కుమారుడు సుదర్శనారెడ్డి మరియు లక్ష్మీస్రవంతిలకు జరగనున్న వివాహ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మండలంలో జోరుగా క్రికెట్ బెట్టింగులు

- ఐసీసీ వరల్డ్ కప్ వేళ భారీ మొత్తంలో బెట్టింగులు
- చేతులు మారుతున్న రూ.కోట్ల రూపాయలు
- విద్యార్థులకు పాకిన క్రికెట్ బెట్టింగ్
- ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయిన అనేక కుటుంబాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. ఐసీసీ ప్రపంచ కప్ టోర్నీలో పరుగుల వరద పారుతున్నట్లు పందేలు భారీగానే జరుగుతున్నాయి. రోజుకు లక్షల రూ.లు చేతులు మారుతున్నాయి. టాస్ వేసింది మొదలు మ్యాచ్ ముగిసే వరకు బెట్టింగ్ నడుస్తుంది.

అంతా ఫోన్లలోనే వ్యవహారం :- బెట్టింగ్ నిర్వాహకులు పకడ్బందీ వ్యూహంతో ముందుకు పోతున్నారు. ఎక్కడా నేరుగా డబ్బు మార్పిడి లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ప్రధాన బుకీల ద్వారా ఏజెంట్లుగా ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు స్థానిక కొరియర్ల ద్వారా బెట్టింగ్ కాసే వ్యక్తుల ఫోన్ నెంబర్లు తీసుకుంటారు. ఆ నంబర్ నుండి మాత్రమే ఫోన్ వెళితే అవతల ఏజెంట్ లిఫ్ట్ చేసి బెట్టింగ్ ఖాయ పరుస్తాడు. బయట వ్యక్తులు ఎవరికన్నా ఫోన్ చేస్తే ఆ నెంబరుకి ఫోన్ లిఫ్ట్ చేయరు. బెట్టింగ్ లో పాల్గొనాలంటే ముందుగా రూ 1 లక్ష ధరావత్తు కొరియర్ కు చెల్లించాలి. ఈ విధంగా సాగే బెట్టింగ్ లో కేవలం కాగితాల మీద అంకెలు మాత్రమే చూపేలా జరుగుతుంది. డబ్బు లావాదేవీలు తరువాత జరుగుతుంటాయి. ఇదంతా కేవలం ఏజెంట్లు, కొరియర్ల మీద ఉన్న నమ్మకంతోనే సాగుతుంది.

ఇటీవల లైవ్ పందాలు :- గతంలో పని చేసిన పోలీసు ఉన్నతాధికారులు క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో క్రికెట్ బుకీలుగా చలామణి అవుతున్న వారిపై ఉక్కు పాదం మోపారు. దీంతో అప్పట్లో క్రికెట్ బెట్టింగ్ కొంత మేర తగ్గింది. ప్రస్తుతం రూటు మారింది. హ్యాండ్ టూ హ్యాండ్ అంటూ బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి. వ్యాపార దుకాణాల్లో పని చేసే యువకులు, విద్యార్థులు ఎక్కువమంది బార్లు, లాడ్జీలు కేంద్రాలుగా చేసుకుని పందేలు కాస్తున్నారు. వారిలో ఒక టీం లీడర్ ఉంటారు. లీడర్ బెట్టింగ్ వేసిన వారికి నగదు లావాదేవీలు చేస్తుంటాడు. గెలుపోటములు బ్యాట్స్ మెన్ చేసే పరుగులు, బౌలర్ తీసే వికెట్ల పై ఎక్కువ పందేలు ఉంటాయి. మ్యాచ్ ముగిసిన తర్వాత టీం లీడర్‌గా ఉన్న వ్యక్తి లెక్కలు చూసి ఎవరికి రావలసింది వారికి ఇస్తారు. అందుకు అతను ఎంతో కొంత కమీషన్ తీసుకుంటాడు. ఇటీవల ఈ తరహా పందేలు కూడా ఎక్కువ అయ్యాయి. దీనికితోడు ఆన్‌లైన్, ఫోన్ల పై నడిపే పందేలు కూడా గుట్టుగా సాగుతున్నాయి. క్రికెట్ మ్యాచ్ ఉంటే హోటళ్లు, బార్లు ఫుల్ అవుతున్నాయి మ్యాచ్ అయిపోయే వరకు అక్కడే మద్యం సేవిస్తూ బెట్టింగులు వేసుకుంటూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.

విద్యా సంస్థల వైపు చూపు :- బెట్టింగ్ మాఫియా విద్యార్థులను కూడా బెట్టింగ్ ఊబిలోకి లాగుతుంది. క్రికెట్ పై మక్కువ ఉన్నవారికి మచ్చిక వేసి వారికి అధిక శాతం డబ్బు ఆశ చూపి పందెం వేయిస్తారు. వారి ద్వారానే విద్యాసంస్థల్లో విద్యార్థులను క్రికెట్ బెట్టింగ్ ఊబిలోకి లాగుతున్నారు. అంతేకాకుండా వడ్డీవ్యాపారులు కూడా విద్యార్థులకు అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తున్నారు. ఆయా కళాశాలల్లో రూ100 నుండి రూ10 వేల వరకు బెట్టింగ్ వేస్తున్నారు. ఆట పూర్తి అయిన వెంటనే ఆన్ లైన్ లో వివరాలు తెలుసుకునేందుకు విద్యార్థులు సెల్ ఫోన్‌లో లేదా కంప్యూటర్ సెంటర్‌కు వెళ్లి పరిశీలించుకుంటారు. ఏజెంట్‌గా ఉన్న విద్యార్థి ఎవరికి రావాల్సిన డబ్బులు వారికి ఇస్తారు మిగిలిన సొమ్ము నిర్వాహకులు అందజేస్తారు. వారు అతనికి కొంత పర్సంటేజీ ముట్టచెప్తారు.

గతంలో పలువురు ఆత్మహత్య: క్రికెట్ బెట్టింగ్‌లకు బానిసలుగా మారి అనేక మంది ఆర్థికంగా చితికిపోతున్నారు పచ్చని కుటుంబాలను గుల్ల చేసుకుంటున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఏడాది క్రితం జరిగిన కొన్ని సంఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. యువత క్రికెట్ బెట్టింగ్‌ల వైపు వెళ్లకుండా, జీవితాలను నాశనం చేసుకోకుండా ఉండాలని పోలీసులు చెబుతున్నారు.

రేషన్ బియ్యాన్ని పక్క దారి పట్టిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పక్క దారి పట్టిస్తే అట్టి డీలర్లపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ మహమ్మద్ నయీమ్ అహ్మద్ అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం చౌక దుకాణ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక దుకాణాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని పేద ప్రజలకు అందించకుండా పక్కదారి పట్టిస్తే అట్టి డీలర్లపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి, సీనియర్ అసిస్టెంట్, పి శేషగిరిరావు, డీలర్లు పాల్గొన్నారు.

కారు బైక్ ఢీ ఒకరు మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని రాజుపాలెం సమీపంలో కారు బైక్ ఢీకొనడంతో కామిసెట్టి బాలనాసర్ (25) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామిసెట్టి బాలనాసర్ రాజుపాలెం నుండి త్రిపురాంతకం వస్తువుండగా శ్రీశైలం వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీనితో బైకుపై వున్న కామిసెట్టి బాల నాసర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో క్షతగాత్రుని త్రిపురాంతకం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం తరలిస్తూండగా మృతి చెందాడు. దీనితో కుటుంబ సభ్యులు కన్నీటి సంద్రంలో మునిగారు. యస్ ఐ సుమన్ ఘటనా స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నవంబర్ 8న నిర్వహించే విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం నవంబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక యర్రగొండపాలెంలోని పూల సుబ్బయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కి పిలుపునిచ్చారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని, విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్ కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివ నాగేంద్ర బాబు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : దేశంలో మొట్టమొదటి సారిగా ఏర్పడిన కేంద్ర కార్మిక సంఘం ఏఐటీయూసీ 104 వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్‌లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ కరపత్రాన్ని కార్మిక సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు కనిగిరి మున్సిపల్ కార్యాలయం నుండి దర్శి చెంచయ్య భవన్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ ప్రదర్శనతో పాటు గార్ల పేట బస్టాండ్ వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు ఆర్ రవీంద్రనాథ్ తో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని అన్నారు. సంవత్సర పరిష్కారం కోసం జరుగుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ నాయకులు షేక్ పాదిలి ఖాసిం వలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్నూరి కోటయ్య, చియాద్రి అశోక్, మధు, ఇమామ్ హుస్సేన్, రామయ్య, కాశయ్య, కిరణ్, నాసర్వలి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎంపీటీసీ నారాయణస్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ దగ్గర నాలి వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి పాల్గొని పెళ్లి కుమార్తెను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పి మల్లిక గర్గ్ ఆదేశానుసారం గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. దేవ ప్రభాకర్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ వెలగ మహేష్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంనకు పట్టణంలోని సూర్య విద్యానికేతన్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ వెలగ మహేష్ విద్యార్థులతో ముచ్చటించారు. చెడు ప్రవర్తనలు అలవాటు చేసుకోవద్దని మంచి నడవడికతో మెలగాలని సూచించారు. విద్యార్థులతో భవిష్యత్తో వృద్ధి చెంది ఉన్నతంగా ఎదగటానికి ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. పెద్ద గోల్స్ సాధించాలంటే ముందుగా చిన్న చిన్న గోల్స్ ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడం వలన పెద్ద గోల్స్ సాధించటానికి స్ఫూర్తి, ఉత్సాహం, క్రమశిక్షణ అలవాడు తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు పోలీస్ స్టేషన్ అంత తిరిగి వారికి వచ్చిన ప్రశ్నలకు అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

రైతు భరోసా కేంద్రాలలో- పంట నమోదు వివరాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాలు నందు ఈ క్రాప్ పంట నమోదు వివరాలు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు తెలిపారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని రైతు భరోసా కేంద్రం నందు గురువారం తాళ్లూరు గ్రామానికి చెందిన ఈ క్రాప్ నమోదు జాబితాను ఆయన ప్రదర్శనగా ఉంచారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ 2023 వ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో భాగంగా పంట నమోదు చేశామని, వాటికి సంబంధించిన జాబితా సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శనగా ఉంచామని ఆయన తెలిపారు. మండలంలో మొత్తం 3439 మంది రైతులకు సంబంధించిన 51 రకాల పంటలకు గాను, 9,504.64 ఎకరాల విస్తీర్ణంలో పంట నమోదు చేసినట్లు ఆయన తెలిపారు .దీనిలో 7373 ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయ ఆహార పంటలు కాగా, 2,131.64 ఎకరాల విస్తీర్ణంలో ఉద్యానవన, ఆగ్రో ఫారెస్ట్రీ పంటలు ఉన్నాయని ఆయన తెలిపారు. పంట నమోదు జాబితా తనిఖీ నిమిత్తం ఉంచిన తరువాత గ్రామ సభల ద్వారా ఏవైనా లోపాలు ఉన్నట్లయితే వ్రాతపూర్వకంగా వివరాలను సేకరించి తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, రైతులు తమ పేర్లను పరిశీలించి తేడాలు ఉన్నట్లయితే గ్రామ సభలో వివరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్, అడ్వైజరీ బోర్డు కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023

విశాలాంధ్ర-ఒంగోలు: జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023 ఘనంగా నిర్వహించినట్టు ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు.ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో పుట్టింటివెలుగు, ఆత్మీయపురస్కారం, జీతెలుగు చిచ్చరపిడుగు, రొమాంటిక్ కపుల్, బెస్ట్ కెమిస్ట్రీ, ఉత్తమ కోడుకు, జీ నారీశక్తి, జీ తెలుగు వెలుగు, ఉత్తమ టైటిల్ సాంగ్ తదితర విభాగాల్లో అవార్డులను ప్రదానం చేయనున్నామన్నారు. అవార్డు విజేతలు, విజేతలకు అవార్డులు అందజేయడానికి విచ్చేసిన ప్రముఖులతో కార్యక్రమం వైభవంగా జరిగిందన్నారు. ప్రఖ్యాత తారల యొక్క మంత్రముగ్ధులయ్యే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను కచ్చితంగా అలరిస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో జీ తెలుగు కుటుంబ సభ్యులతో పాటు ప్రముఖ హీరో నాని, రామ్ గోపాల్ వర్మ, సంయుక్తా మీనన్, రేణు దేశాయ్, అనిల్ రావిపూడి, తరుణ్ భాస్కర్, అనంత్ శ్రీరామ్, సుమ-రాజీవ్ కనకాల, రఘు బాబు, పాయల్ రాజ్ పుత్, కావ్య కల్యాణ్ రామ్, అనసూయ తదితరులు ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరయ్యారన్నారు. ఘనంగా జరిగిన వేడుకలు హృదయాలను హత్తుకునే ప్రదర్శనలతో ఈ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందని చెప్పారు.

నక్షత్ర, మినర్వా హోటల్లో చోరీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పామూరు బస్టాండ్ లోని నక్షత్ర, మినర్వా హోటల్లో బుధవారం రాత్రి చోరీ జరిగిన సంఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే బుధవారం రాత్రి ఒంటి గంట సమయంలో ఓ దొంగ హోటళ్ళ వెనక వైపు నుంచి వచ్చి క్యాష్ కౌంటర్లో ఉన్న లక్ష పదివేల నగదు తీసుకొని వెళ్లాడు. దొంగతనం చేసే దృశ్యాలను సీసీ కెమెరాలు రికార్డు అయినట్లు హోటల్ నిర్వాహకులు తుఫాన్ బాబు, రసూల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సైబర్ క్రైమ్ పోలీసులు వేలిముద్రలు సేకరించగా ఎస్సై మాధవరావు ఆధ్వర్యంలో విచారణ జరుగుతుంది.

టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుములకు ఆహ్వాన పత్రికను అందించిన కాపు సోదరులు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డిని నియోజకవర్గ కాపు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 29వ తేదీన కంభం మండలం, తురిమెళ్ళ గ్రామంలో కామ్రేడ్ పూల సుబ్బయ్య గారి విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు దుత్తా బాలీశ్వరయ్య, పుట్టా బాలకృష్ణ, బత్తిని తిరుపతి, డి గోపాల్‌రెడ్డి, నారిశెట్టి కరుణాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అరియర్స్ చెల్లించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉపాధ్యాయులకు 2019 నుండి రావలసిన డీఏ అరియర్స్, సరెండర్ లీవ్ నగదు అదే విధంగా పిఎఫ్, ఏపీజిఎల్ఐ లోన్లు, క్లోజర్లు వెంటనే మంజూరు చేయాలని ఏపీటీఎఫ్ సియస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జెఎస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు 2019 నుండి అరియర్స్ కోసం ఎదురుచూస్తున్నారని, డి ఏ అరియర్స్ గాని, సరెండర్ లీవ్ గాని పిఆర్సి అరియర్స్ గాని ఏవి చెల్లించకుండా ప్రభుత్వము తాము జారీ చేసిన ఉత్తర్వులు కూడా అమలు చేయలేక పోతుందని ఇది చాలా అన్యాయమని వారు తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని రకాల బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగస్తులకు మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వివాహ మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గురువారం మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గుజ్జుల సుబ్బారెడ్డి కుమార్తె అనూష వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధువు అనూషకు అక్షింతలు చల్లి, జీవితం సుఖసంతోషాలతో ఉండాలని దీవించారు. తదనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పేరుపేరునా పార్టీ నాయకులు, కార్యకర్తలను పిలిచి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. నాయకుల, కార్యకర్తల సమస్యల పరిష్కారంలో తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వివాహ మహోత్సవానికి హాజరైన ఆయనకు గ్రామంలో కార్యకర్తలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బ్రహ్మారెడ్డి, బొద్దికూరపాడు సర్పంచ్ మందా శాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ జి మోషే, గ్రామ మాజీ సర్పంచ్ ఓబులరెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలు సృష్టించిన నిందితుల పై చర్యలు

- నకిలీ పత్రాలు, స్టాంప్స్ మరియు ఫోర్జరీ కేసులపై సిట్ టీంతో సమీక్ష నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ
- ఇళ్ల స్థలాలు మరియు వ్యవసాయ భూములపై నకిలీ పత్రాలు సృష్టించిన నిందితులను పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్ట్ చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశాలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సందర్శించి జిల్లాలో ఇప్పటివరకు నమోదైన నకిలీ డాక్యుమెంట్స్, రబ్బర్ స్టాంప్స్ మరియు ఫోర్జరీకి సంబంధించిన 19 కేసులపై ప్రత్యేక దర్యాప్తు టీం అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కేసులపై వివిధ దశల్లో దర్యాప్తులో పురోగతి, పలు శాఖల నుండి డాక్యుమెంట్స్ నిర్ధారించుట, నిందితుల గుర్తింపు, అరెస్ట్ మరియు ఇతర అంశాలపై ఆరా తీశారు. ఆ కేసుల్లో సంబంధిత డాక్యుమెంట్స్ మరియు సీ.డీ ఫైల్స్ క్షుణ్ణంగా పలిశీలించి పలు సూచనలు, సలహాలు తెలియజేసారు. ఈ కేసుల్లో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలు మరియు కారణాలు వారీగా నకిలీ డాకుమెంట్స్ గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆధారాలతో పోలీసు, రెవెన్యూ మరియు రిజిస్ట్రార్ వారి సహకారం, సమన్వయంతో లోతుగా దర్యాప్తు చేయాలని, ఇళ్ల స్థలాలు, ప్లాట్లు మరియు వ్యవసాయ భూములపై రిజిస్ట్రేషన్ పత్రాలు, డీకే, డెత్, ఈసీ మరియు ఇతర పత్రాలను సంబంధిత శాఖల ద్వారా వెరిఫై చేసి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులు, డాక్యుమెంట్లను గుర్తించాలని, ఆయా స్థలాలపై నకిలీ పత్రాలు సృష్టించిన నిందితులను పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్ట్ చెయ్యాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కేసులకు సంబంధించిన ప్రతి డాక్యుమెంట్ వెరిఫికేషన్ జరుగుతున్నదని, పలు నకిలీ డాకుమెంట్స్ ను సీజ్ చెయ్యడం జరిగిందని, ఇంకా లోతుగా దర్యాప్తు చేసి, మిగిలిన నిందితులను అరెస్టు చేసి శిక్ష పడేలా బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏ ఎస్ పి (అడ్మిన్) కె.నాగేశ్వర రావు ఏ ఎస్ పి (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, డిఎస్‌బి డీఎస్పీ బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి, దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, కనిగిరి డిఎస్పీ రామరాజు, సిట్ టీం సీఐలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి.) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం. గోదాములో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు. ఎఫ్.ఎల్.సి. నిర్వహణ, పూర్తి చేసిన వాటిని భద్రపరుస్తున్న తీరును ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ఎఫ్.ఎల్.సి. ప్రక్రియను నిర్వహిస్తున్నా మన్నారు. పటిష్ట భద్రత మధ్య ఈ మొత్తం ప్రక్రియను సి.సి.టి.వి.ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా లాగ్బుక్ రిజిస్టర్ ఏర్పాటు: చేశామన్నారు. ఎఫ్.ఎల్.సి. ప్రక్రియ కోసం 12 బృందాలు పనిచేస్తున్నాయని. అదనంగా మరో 2 బృందాల కోసం ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. నవంబరు 10వ తారీకులోపు ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 30 శాతం పని పూర్తి చేశామన్నారు. ఈ.వి.ఎం.లు ఏవైనా తిరస్కరణకు గురైతే ఆ వివరాలను వెంటనే ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ లో కూడా నమోదు చేస్తున్నామన్నారు. డి.ఆర్.ఓ., సూపరింటెండెంట్ ఈ ప్రాంగణంలోనే ఉండి మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, డి.ఆర్., శ్రీమతి ఆర్. శ్రీలత, కలెక్టరేట్లోని ఎన్నికల విభాగ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన జిల్లా పోలీసులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్స వాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దర్శి సబ్-డివిజన్ పరిధిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు, స్వచ్ఛం దంగా ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తదానం చేసారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా నేడు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, వారు చేసే ఈ రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందని పోలీస్ అధికారులు అన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, మరియు ప్రజలకు పోలీస్ అధికారులు ఫ్రూట్ జ్యూస్ మరియు బిస్కెట్లను అందజేసారు. సమాజం కొరకు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలను అధికారులు అభినందించి, సర్టిఫికేట్స్ లను అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో దర్శి సబ్ డివిజన్ ఎస్సైలు రామకృష్ణ, సుధాకర్, వెంకట సైదులు, బ్రహ్మనాయుడు,కృష్ణయ్య,సుమన్, దేవకుమార్ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ఆదాయంలో పంచాయితీలకు వాటా ఇవ్వాలి : వీరభద్రాచారి డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో చేస్తున్న ఇసుక వ్యాపారం నుండి వచ్చే వేల కోట్ల ఆదాయం నుండి పంచాయితీలకు వాటా నిధులు ఇవ్వాలని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీరభద్రాచారి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీరాజ్ చట్టం ప్రకారం పంచా యితీల ఆధీనంలో ఉన్న ఇసుక క్వారీలను ప్రభుత్వం కబ్జా చేసి వ్యాపారం చేసుకుంటూ ఆదాయం పొందుతూ పంచాయితీలకు మొండి చెయ్యి చూపుతున్న తీరు దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వాలలో ఇసుక వేలం వేసి స్థానిక సంస్థలకు వాటా లుగా పంపిణీ చేయడం ద్వారా పంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ లలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఉండే వనిఅన్నారు. గ్రానైట్, గ్రావెల్ కు సంభందించిన, స్థానిక సంస్థల మినరల్ సెస్ వాటా నిధులు గత దశాబ్దాలుగా వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వం పంపిణీ చేయకుండా దారి మళ్లిస్తున్నారు. ఈ తీరు పై స్పందించని ప్రభుత్వం స్థానిక సంస్థల మినరల్ ఆదాయాలను, సహజ వనరులను అనకొండవలె మింగేస్తున్న తీరు వీడి పంచాయితీలకు చట్ట ప్రకారం రావలసిన ఇసుక ఆదాయంలో వాటా నిధులు ఇవ్వాలని వీర భద్రా చారి డిమాండ్ చేశారు. న్యాయ పోరాటం చేసైనా నిధులు రాబట్టుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జిపి రామారావు

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు లేక అనావృష్టితో రైతులు సాగు చేసే పంటలు ఎండిపోతున్నాయని, పశ్చిమ ప్రాంత రైతులను, వ్యవసాయ కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి జిపిరామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కనిగిరి మండలం కాశిరెడ్డి కాలనీ 7వ సచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. జిపిరామారావు మాట్లాడుతూ వర్షాలు లేక ఉపాధి కరువై ఆకలితో అల్లాడుతున్న ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి పదివేల రూపాయలు పెన్షన్ తో పాటు 35 కిలోల బియ్యం ఇతర నిత్యవసర వస్తువులను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఫీజులు రద్దు చేయాలని పేదల ఇళ్లకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులకు పంటలకు అనుగుణంగా పంట నష్టం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి.బాలిరెడ్డి, కోటయ్య, అంకమ్మ, చిన్న అంకమ్మ ,రమణమ్మ, కాశీం వలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సచివాలయ అధికారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది.

ఎంఎంఆర్ ఫౌండేషన్ కు అండగా ఉంటా...

విశాలాంధ్ర- ఒంగోలు: ప్రముఖ హై కోర్టు న్యాయవాది మేకల రామ్మూర్తి కుమారుడు కిషోర్ పుట్టిన రోజు సందర్భంగా ఎంఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఉమా మనోవికాస కేంద్రంలో విద్యార్థులకు గురువారం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ నేతృత్వంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో రామ్మూర్తి కుటుంబ సభ్యులు హాజరైన ఉమా మనోవికాస కేంద్రంలో విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది మేకల రామ్మూర్తి మాట్లాడుతూ ఎంఎంఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. తమ వంతు సహకారం వెళ్లప్పుడూ ఫౌండేషన్కు ఉంటుందన్నారు. భవిష్యత్తులో భూ ఇంటిలో ఏ శుభకార్యం చేయాలనుకున్నా, కొంత మేర నగదును హెచ్చించి ఎంఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాది మేకల రామ్మూర్తి ఫౌండేషన్కు మొదటి నుండి కొండంత అండగా ఉన్నారని తెలిపారు. వారి సుచనలు, సలహాలు తీసుకుంటూ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా వారి సూచనలతో ఇంకా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడతామని మక్కెన థామస్ పేర్కొన్నారు.

'సిట్'లో దిశా, ఎస్సీ,ఎస్టీ డీఎస్పీలను చేర్చాలి

-దళిత నేత నీలం నాగేంద్ర రావు

విశాలాంధ్ర-ఒంగోలు : నకిలీ స్టాంప్ లు, పత్రాల భూ స్కాం లో బాలినేని ఆరోపణలు నిజమేనని సిట్ లో దిశ మరియు ఎస్సీ ఎస్టీ డియస్పీ లను చేర్చాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సమితి కార్యాలయం లో నీలం నాగేంద్ర రావు విలేకర్ల తో మాట్లాడారు. తాలూకా సిఐ భక్తవత్సల రెడ్డి నకిలీ స్టాంప్ లు డాకుమెంట్లు పట్టుకున్నపుడు చిదేళ్ల పూర్ణచంద్రరావు తో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేసారన్నారు. సుమారు 123 డాక్యుమెంట్లు సీజ్ చేశామని పోలీస్ శాఖ ప్రకటించిందన్నారు.రిజిస్టర్ మరియు ప్రభుత్వ భూముల నకిలీ డాక్యుమెంట్ లతో కబ్జా చేసి అమ్ముకొనే ల్యాండ్ గ్రాబెర్స్ ని అరెస్ట్ చెయ్యడానికి జిల్లా కలెక్టర్, యస్పీలు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) ఆగమేగాలమీద ఏర్పాటు చేసారన్నారు. మొదట సిట్‌లో దర్శి డియస్పీ అశోక్ వర్ధన్ రెడ్డిని మరియు కొంతమంది ఎసై సిఐలను నియమించారన్నారు. దర్శి డిఎస్పీ కి వైవీ సుబ్బారెడ్డి విధేయుడిగా ప్రచారంల ఉన్నది ఏఎస్పి పర్యవేక్షణ లో జిల్లా ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డిని కుడా సిట్ లో చేర్చారు. సిట్ ఏర్పడి 16 రోజులైనా నమోదు ఐనా పదహారు కేసుల్లో కేవలం 20 మందిని మాత్రమే అరెస్ట్ చేశారు. ఇందులో కూడా డికే పట్టాలు తయారు చేసారనే ఆరోపణలతో మాల మాదిగల మీద కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. సిట్‌లో పిర్యాదు చేసిన బాధితులకు ఎస్పీ గ్రీవెన్స్ సెల్ లాగా రసీదులు ఇవ్వాల న్నారు. సిట్ దర్యాప్తు కు సహకరించని రెవిన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను కూడా సిట్ అరెస్ట్ చెయ్యాలని నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు.

ఏమి ఉద్ధరించారని జగన్ సామాజిక సాధకారిత బస్సు యాత్రలు

విశాలాంధ్ర-ఒంగోలు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలలోకి రావడానికి భయపడి తన మంత్రివర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మంత్రులను ఎమ్మెల్యే లను ఎమ్మెల్సీలను బస్సు యాత్రలు చేయమనడం విడ్డూరంగా ఉందని పిసిసి అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ తెలిపారు. దళితుల పట్ల ఊచకోత కోస్తూ దళిత మహిళల పట్ల అత్యాచారాలు పెరిగిపోతే దళిత డ్రైవర్‌ని చంపి సాక్షాత్తు అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు శవాన్ని డోర్ డెలివరీ చేస్తే ముఖ్యమంత్రి సిగ్గు లేకుండా ఆయనతో చట్టపట్టాలు ఏసుకొని తిరగడం దేనికి సంకేతం అని సతీష్ ప్రశ్నించారు. ఎస్టీ కుర్రవాడి నోట్లో మూత్రం పోసిన ఘటన ఒంగోలులో జరిగిందని ఇలాంటివి వెలుగులో రానివి చాలా ఉన్నాయని అప్పుడు మాట్లాడని మంత్రులు ఇప్పుడేదో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఏదో ఉద్ధరిస్తున్నామని ప్రజల్లోకి రావడం సిగ్గుచేటని ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేటట్టు చేయకుండా కేవలం వారి పట్ల ఇంత నిర్లక్ష్యం ఏ ప్రభుత్వంలో జరగలేదని ముస్లింస్ పైన దాడులు కూడా జరుగుతున్నాయని కానీ వాటిని ఏ ముస్లిం మంత్రి ఖండించలేదని సతీష్ దుయ్యబట్టారు.

ఆర్‌బికేలలో ఖరీఫ్ 2023జాబితా ప్రదర్శన

ఏఓ. హరిజవహర్ లాల్ నాయక్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఖరీఫ్ పంట నమోదు కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ 2023కు సంబంధించి మండలంలోని అన్ని ఆర్‌బికే కేంద్రాలలో మొత్తం 8753 ఎకరాలలో నమోదు చేసిన ఇ క్రాప్ నమోదు జాబితాను గురువారం నాడు మండల వ్యవసాయ అధికారి డి. హరిజవహర్ లాల్ నాయక్ ముసయిదా జాబితాను విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచు మండలంలోని అన్ని ఆర్‌బికేలలో జాబితాలను అక్టోబర్ 26నుండి 29వరకు రైతుల పరిశీలన కొరకు ఇ క్రాప్ చేసిన రైతుల, పంటల వివరాలను తనిఖీ చేసుకోవాలని, ఆ జాబితాలలో ఏమైనా మార్పులు ఉన్నాయెడల సమీపంలోని ఆర్‌బికేలలో వున్న విఏఏ, విహెచ్ఏ, విఎస్ఏలను కలసి జాబితాలలో పొర పాట్లు వున్న యెడల సరిచేసుకోవాలని ఏ. ఓ కోరారు. గ్రామ సభలలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.

వైసీపీ కార్యకర్తను పరామర్శించిన బూచేపల్లి

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గురువారం రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ కార్యకర్తను పరామర్శించారు. మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓబుల రెడ్డి కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తమ నివాస గృహంలో విశ్రాంతి పొందుతున్నాడు. ఓబులరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి తానున్నానంటూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బ్రహ్మారెడ్డి, బొద్ధి కూరపాడు సర్పంచ్ మందా సావ సామ్సన్, గ్రామ ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, మండల మాజీ ఎంపీపీ జి మోషే, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

గుంటుపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-పిసీపల్లి : నేడు గుంటుపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అధికారి శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు. సాయంత్రం నాలుగు గంటల నుండి జరిగే ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొనడం జరుగుతుందని గడపగడపకి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాల గురించి వివరించడం జరుగుతుందని మండల స్థాయి అధికారులు అందరూ తమ శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికతో హాజరు కావాలని తెలియజేశారు.

దశదిన కార్యక్రమంలో చింతల చెరువు, బన్నీ, గంగసాని

విశాలాంధ్ర-పామూరు : మండ లంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు పిచ్చాల మాల కొండరెడ్డి ఇటీవల మృతి చెందారు. గురువారం దశదిన కార్యక్ర మంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి, ఒంగోలు పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి (బన్నీ), వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, వివేక విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, ముడియం అనంత రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, ఇర్రి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని మాల కొండ రెడ్డి చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు.

వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ముండ్లమూరు గ్రామపంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామానికి చెందిన ముండ్లమూరు ఎంపీటీసీ సభ్యురాలు గండి ఏలియా నాగేంద్రం కుమారుడు గ్రామ వాలంటీర్ వరుడు గండి అనిల్, వధువు లావణ్యల వివాహ కార్యక్రమానికి దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరై వరుడు అనిల్ వధువు లావణ్యలకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమం పాస్టర్ షెఫర్డ్ గురవయ్య, స్థానిక పాస్టర్ గండి బెంజిమెన్ లు వివాహ కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ సూది దేవర అంజయ్య, జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, వైస్ ఎంపీపీ బంకారమణమ్మ నాగిరెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, , మిట్ట కోటిరెడ్డి, గంగినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని ఎగువపల్లి గ్రామానికి చెందిన అట్లూరు మల్లిఖార్జున రాజు కుమార్తె దీప్తి, పవన్ కుమార్‌ల వివాహ రిసెప్షన్ వేడుక బెంగుళూరులోని శ్రింగార ప్యాలెస్ గార్డెన్‌లో బుధవారం రాత్రి జరిగింది. కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, చింతపూడి మాజీ సర్పంచ్ యం.నరసింహ రాజు, భైరవకోన మాజీ చైర్మెన్ ముప్పాళ్ళ నరసరాజు, జిల్లా షీప్ సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు తోడేటి గోపి తదితరులు పాల్గొన్నారు.

నాలి వివాహ వేడుకల్లో చింతలచెరువు

విశాలాంధ్ర-కనిగిరి: వైసీపీ నాయకులు నాని వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి దంపతుల కుమార్తె నాలి అమూల్య వివాహ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి గురు వారం స్థానిక ఎన్జీవో కాలనీలో పాల్గొన్నారు. పెళ్లి కుమార్తె నాలి అమూల్యను దీవించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

క్వాలిటీ సర్టిఫికేషన్ నియమ నిబంధనల అమలుకు కార్యాచరణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబు దారీ తనం, ఖచ్చితత్వం, రికార్డుల ప్రక్షాళన, ఈ' ఆఫీస్ అమలు, అంతర్గత ఆడిట్, ఉద్యోగుల శిక్షణ, తదితర అంశాలలో సమూల ప్రక్షాళనే ధ్యేయంగా నూతన నవకల్పనలు, విధివిధానాలు అమలు చేయుటంతోపాటు ఐఎస్ఓ 9001 క్వాలిటీ స్టాండర్ట్ అమలుకు స్టాండింగ్ కమిటీతో పాటు ఇతర 5 కమిటీలను జిల్లా కలెక్టర్ శ్రీ ఎ.ఎస్. దినేష్ కుమార్ నియమించారు. కలెక్టర్ చైర్మన్‌గా మొత్తం 13మంది సభ్యులతో స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేశారు.

స్టాండింగ్ కమిటీ సభ్యులు : కలెక్టర్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ వైస్ చైర్మెన్, అసిస్టెంట్ కలెక్టర్ - మెంబర్ కన్వీనర్, డీఆర్డీ, సీపీఓ, జిల్లా సహకార అధికారి (డిసీఓ), డిఇఓ, డీపీఓ, జేడీ అగ్రికల్చర్, ఏడి డిసేబుల్ వెల్ఫేర్, ఈఈ క్వాలిటీ కంట్రోల్, డీఏఓ, డీఎంహెచ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్. కమిటీల వారికి కేటాయించిన కార్యాచరణపై నవంబర్ 2వ వారంలో సమావేశం జరుగును.

రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ-క్రాప్ ముసాయిదా జాబితా



విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట మండలంలో 2023 - ఖరీఫ్ సీజన్ లో 11,350 ఎకరాలలో పంటల సాగు ఈ-క్రాప్ నమోదు పూర్తి చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ అన్నారు. మండలంలోని సలకలవీడు రైతు భరోసా కేంద్రాన్ని గురువారం సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ నెల 26 నుండి 29 వరకు అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రైతు సోదరులు మీ రైతు భరోసా కేంద్రంలో సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించబడిన ముసాయిదా జాబితాను పరిశీలించి తమ అభ్యం తరాలను వ్రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ముసాయిదా జాబితాను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదును పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు

విశాలాంధ్ర-గిద్దలూరు: మండలంలోని సంజీరాయుని పేట, ఓబులాపురం, ముళ్ళపాడు 2 రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ 2023-24 ఈ-పంట సామాజిక తనిఖీ,గ్రామసభ కార్యక్రమాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారిపేట మండలాలలో ఖరీఫ్ 2023-24 సీజన్ లో 40,570 ఎకరాల లో 19665 మంది రైతులకు ఈ పంట నమోదు చేసి పూర్తి చేయడం జరిగిందన్నారు.సబ్ డివిజన్లోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఈ-పంట నమోదు ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. గ్రామసభలు నిర్వహించి రైతు భరోసా కేంద్రాల వద్ద సిబ్బంది జాబితాలో ఉన్న రైతు పేర్లను,పంట పేరు,నీటి వనరు మొదలగు వివరాలు చదివి వినిపించడం జరుగుతుందన్నారు.కావున ఆయా గ్రామానికి చెందిన సంబంధిత రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్‌రెడ్డి, రైతు భరోసా సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాఫ్ నమోదు జాబితా ప్రదర్శన

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఖరీఫ్ సీజన్ 2023 సంవత్సరానికి సంబంధించి ఆయా రైతు భరోసా కేంద్రాల పరిధిలో నమోదు చేసిన ఈ క్రాఫ్ జాబితాలను ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి తెలియజేశారు. ఇందులో భాగంగా గురువారం నేరేడుపల్లి రైతు భరోసా కేంద్రంలో స్థానిక ప్రజా ప్రతినిధులు రైతు సోదరుల సమక్షంలో ఈ క్రాఫ్ జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈనెల 26 నుండి 29 వరకు అన్ని రైతు భరోసా కేంద్రాలలో జాబితా సిద్ధంగా ఉంటుందని సామాజిక తనిఖీ నిమిత్తం గ్రామ సభలు నిర్వహించి ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగిందని తద్వారా ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ వ్యవసాయ సహాయకులకు లిఖిత రాతపూర్వకంగా తమ అభ్యంతరాన్ని తెలియజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతు సోదరులందరూ వినియోగించుకుని వ్యవసాయ శాఖ అధికారులకు పూర్తిగా సహకరించాలని మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి తెలిపారు.

వలసలు లేకుండా స్థానికంగా ఉపాధి కల్పిస్తా - మాజీ ఎమ్మెల్యే ఉగ్ర



విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలో ప్రజలు వలసలు వెళ్లకుండా ఆయా గ్రామాల్లోని స్థానికంగా ఉపాధి కల్పించి మెరుగైన అవకాశాలు కల్పిస్తానని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ శంఖవరం, కనిగిరి మండలంలోని పాలూరివారి పల్లి గ్రామంలో మన ఊరు మన ఉగ్ర, బాబుతో నేను కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉగ్ర స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని తెదేపా అధికారంలోకి రాగానే ఇంటింటికి మంచినీరు, అంతర్గత రహదారులు, సైడ్ కాలువలు ఏర్పాటు, పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు జరిగేలా చూస్తారని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు ప్రజలందరూ చరమగీతం పాడి తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, కోట సురేష్ బాబు, షేక్ రిజ్వాన్, ముచ్చుమూరి చెంచిరెడ్డి, మూలే సోమిరెడ్డి, ధర్మ, బ్రహ్మయ్య, గొరిగే కొండయ్య, బాలు కోటేశ్వరరావు, సంగన దాసరథరామిరెడ్డి, రామిరెడ్డి, అయ్యప్ప, వెండ్లూరి నాగేశ్వరరావు, తిరుపతియ్య, తతపూడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-మార్కాపురం : పేదలకు నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా గురువారం ఉదయం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ మోర్చా నాయకులు గాలి వెంకట్రామి రెడ్డిల ఆధ్వర్యంలో ఒంగోలు రహదారిలో గల రైల్వే స్టేషన్ సమీపంలో వున్న ప్రభుత్వ స్థలంలో 150 మంది పేద మహిళలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జెండాలను పాతారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాస స్థలాలు మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ పదేపదే కాళ్లు అరిగేలా తిరుగుతున్న ప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం అనాగరికమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు అర్హులైన ప్రతి పేదవాడికి నివాస స్థలాలు అందజేస్తామని పదేపదే చెబుతున్నప్పటికీ, ఆచరణలో మాత్రం అందు విరుద్ధంగా జరుగుతుందని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు అనేక సంవత్సరాలుగా నివాస స్థలాలు లేక, మరోవైపు అద్దెలు కట్టలేక బిక్కు బిక్కు మంటూ దుర్భర జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పేరుతో బూటకపు కాలనీలను ఏర్పాటు చేసి పేదలను మభ్య పెడుతుందని విమర్శించారు. అపరిష్కృతంగా నివాస స్థలాల సమస్యను పరిష్కరించాలని, లేనిచో భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ జావిద్ అన్వర్, గాలి వెంకట్రామిరెడ్డిలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొగ్గు రామిరెడ్డి, మస్తాన్, రిజ్వాన్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముండ్లపాడులో వాసవీ మాతాకి ఊంజల్ సేవా



విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో వాసవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహిం చారు. శరన్నవరాత్రుల అనంతరం అమ్మవారికి నిర్వహించే ఊంజల్ సేవ (ఉయ్యాల పేరంటం) అద్భుతంగా నిర్వహించడం ఆలయం ప్రత్యేకత. అమ్మవారికి నిర్వహించే ఈ ఉయ్యాలపేరంటం చూడటానికి గ్రామంలోని ఆర్యవైశ్యులు వృత్తి, ఉద్యోగ, వ్యాపార రీత్యా ఎక్కడ స్థిరపడిన ఖచ్చితంగా హాజరై అమ్మవారి ఆశీర్వచనాలు అందుకుంటారు. ఊంజలసేవ రోజున ఆలయ కమిటీ వారు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి లక్కీ డిప్ ద్వారాఈ ఊంజల్ సేవ రోజున బహుమతులు అంద చేశారు. కార్యక్రమం లో శ్రీ సీతా రామాంజనేయుస్వామి దేవస్థానం కమిటీ ప్రెసిడెంట్ శివాపురం ధనుంజయ గుప్తా,మునగనూరి సుబ్బరంగయ్య, శివాపురం సత్యనారాయణ, దేవేంద్ర కుమార్,రాజా, గొంట్ల రామయ్య, గంగిశెట్టి రామసుబ్బయ్య, కమిటీ సభ్యులు, ఆలయ మహిళా కమిటీ సభ్యులు సురేఖ, సుప్రజ, వరలక్ష్మి, వెంకట సుబ్బమ్మ, పాల్గొన్నారు.

గ్రామాలలో నీటి సమస్యలు పరిష్కరించండి బీజేపీ అధ్యక్షుడు గండి వీరారెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలపురం, చిలకచర్ల, చింతల అగ్రహారం, రామచంద్ర కోట, గ్రామాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని భాజపా దోర్నాల మండల భాజపా అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి గురువారం స్థానిక శివసదనం నందు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు స్పందించి గ్రామాలలో ప్రజలు మంచినీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, రైతులు పశువులకు దాహం తీర్చలేని పరిస్థితి అని, అధికారుల స్పందించి మోటార్లను మరమ్మతులు చేయాలని ఆయన కోరారు. మరమత్తులు చేయని యెడల పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు అల్లా రెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షులు శ్రీను, ఎస్టీ మోర్చ అధ్యక్షుడు కాశీ నాయక్ తదితరుల పాల్గొన్నారు.